పట్టుదలతో చదివితే ఉన్నత స్థాయికి

విద్యార్థులు 100 శాతం హాజరవ్వాలి

నాణ్యమైన విద్య మెరుగైన వసతులు

కలెక్టర్ ప్రతిమా సింగ్

2



www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

శుక్రవారం | 30 | అక్టోబర్ | 2026 | పేజీలు: 08

భూ కబ్జా... పట్టించుకోవట్లే!

ఫిర్యాదు చేసినా అధికారుల మౌనం !!

చర్యలు తీసుకోవాలని మిద్దెల మల్లారెడ్డి డిమాండ్

మియాపూర్ ప్రభుత్వ భూమి సర్వే నంబర్ వంద, వంద ఒకటిలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

శేరిలింగంపల్లి, అక్షిత ప్రతినిధి : భూ కబ్జాలకు అంతు చిక్కడం లేదు. కాసులకు కక్కుర్తి పడి రెవిన్యూ అధికారులు మౌనంగా ఉంటున్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్ కు ఆనుకొని ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ భూమిలో దాదాపు రెండు వందల గజాల అక్రమ నిర్మాణాన్ని మొదలుపెట్టారు. ఇట్టి అక్రమ నిర్మాణం మొదలుపెట్టారని రెవెన్యూ డిపార్ట్ మెంట్ కు సంబంధించిన కిందిస్థాయి అధికారికి వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయడం జరిగింది. కానీ అతను ఎలాంటి చర్య తీసుకోలేదు. ఇట్టి విషయంపై తహసీల్దార్ మహిపాల్ రెడ్డి స్వయంగా పరిశీలించి చర్య తీసుకోవాలని ఒక ప్రకటనలో మిద్దెల మల్లారెడ్డి తెలిపారు. ప్రభుత్వ భూమిని కాపాడవలసిన ప్రభుత్వ అధికారులు ప్రజలు ఫిర్యాదు చేసినా తాత్సారం చేయడం ఎంతవరకు సబబు అని ..మిగతా 2లో

ఎస్సీ, ఎస్టీల ఆర్థిక

పరిపుష్టికి కృషి

సమన్వయంతోనే సక్సెస్

ఎస్సీ, ఎస్టీ వర్గాల ఆర్థిక అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

అభివృద్ధి నిధులపై ప్రతి శాఖ అధికారులు అవగాహన కల్పించాలి

ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నల్గొండ, అక్షిత ప్రతినిధి : ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ప్రజలకు ప్రత్యేక అభివృద్ధి నిధులపై అవగాహన కల్పించి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు, కార్యక్రమాల ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చూడాలని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి, సంపద పెంపునకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. గురువారం ఆయన నల్లగొండ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో షెడ్యూల్డ్ కులాల ప్రత్యేక అభివృద్ధి నిధుల (ఎస్సీ ఎస్డీఎఫ్) వినియోగం, అభివృద్ధి పనుల పురోగతిపై వివిధ ప్రభుత్వ శాఖల ..మిగతా 2లో

సాధించే వరకు పోరు

హక్కుల సాధనకు ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల రిలే దీక్షలు

చాలీచాలని వేతనాలు భద్రత లేని ఉద్యోగం

బజారుకెక్కిన వైద్య సేవకులు

18 రోజులుగా దీక్షలు స్పందించని వైద్య శాఖ

వరంగల్, అక్షిత బ్యూరో: ఎన్ హెచ్ఎం ఉద్యోగులు, వైద్యులు, వివిధ స్థాయిల్లో సేవలందిస్తున్న పట్టణ గ్రామీణ ఉద్యోగులు సమ్మె చేస్తున్నారు. 17 రోజులు గడుస్తున్న ప్రభుత్వం ఇంతవరకు ఏ విధమైన ..మిగతా 2లో

నాణ్యమైన

వైద్య సేవలు అందాలి

కలెక్టర్ అనురాగ్ జయంతి

వెల్వర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

వలిగొండ/ అక్షిత న్యూస్: ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చూడాలని యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని వెల్వర్తి గ్రామంలోని ..మిగతా 2లో

ఎస్సీ, ఎస్టీల ఆర్థిక పరిపుష్టికి కృషి

మొదటి పేజీ తరువాయి...

అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశం లో మాట్లాడుతూ,జిల్లాలో ఎస్సీ వర్గాల అభివృద్ధి కోసం కేటాయించిన నిధులతో చేపట్టే పనులు, వాటి ద్వారా కలిగే ప్రయోజనాలపై ఆయా వర్గాల ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రతి శాఖ తమ పరిధిలో అమలవు తున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరా లను అర్హులైన లబ్ధిదారులకు తెలియజేయాలని, నిధుల వినియోగం కేవలం ఖర్చులకే పరిమితం కాకుండా, ఎస్సీ, ఎస్టీ వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి దోహదపడేలా ఉండాలని స్పష్టం చేశారు. ఈ వర్గాల అభివృద్ధిపై ప్రతి నెలా సమీక్ష సమావేశాలు నిర్వహించి, చేపట్టిన పనుల పురోగతిని పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఎస్సీ అభివృద్ధి నిధుల కేటాయింపు, వినియోగం, అమలవుతున్న కార్యక్రమాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ఎస్సీ, ఎస్టీ కమిషన్ ప్రతినిధులు, సంబంధిత మంత్రులు, ఎమ్మెల్యేలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఆయా వర్గాల అభివృద్ధిపై చర్చించారని వేముల వీరేశం తెలిపారు.

ఈ వర్గాలకు ప్రభుత్వ పథకాల ద్వారా మరింత ప్రయోజనం కల్పించాల్సిన అవసరాన్ని ప్రజా ప్రతినిధులు, సభ్యులు సమావేశంలో ప్రస్తావించారని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధికి సంబంధించి వివిధ శాఖల మధ్య సమన్వయం పెరగాలని, ఆయా వర్గాల ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలపై సరైన అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షిస్తున్నారని, ఎస్సీ అభివృద్ధి నిధులకు బడ్జెట్‌లో తగిన కేటాయింపులు చేస్తూ, వాటిని అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల సంక్షేమం, ఆర్థిక స్వావలంబన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ,ఈ వర్గాల ఆదాయం, ఆస్తులు, జీవన ప్రమాణాలు పెరిగేలా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లి, తెలంగాణకు దేశవ్యాప్తంగా మంచి పేరు తీసుకురావాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు. ఆర్థిక ఇబ్బందుల నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కిస్తూనే ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు.

ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సేవలు అందించాలన్నది ముఖ్యమంత్రి లక్ష్యమని వేముల వీరేశం తెలిపారు. ఈ దిశగా యంగ్ ఇండియా స్కూళ్లు, తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుతో ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. మొదట నియోజకవర్గానికి ఒక పాఠశాల ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరించి, ప్రతి మండలానికి ఒక పాఠశాల ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తోందని తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన విద్యార్థులు నాణ్యమైన విద్యను పొందేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్య, వైద్య రంగాల్లో మెరుగైన సదుపాయాలు అందుబాటులోకి వస్తే ఆయా వర్గాల సామాజిక అభివృద్ధి వేగవంతమవుతుందని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి, విద్య, వైద్య సదుపాయాల మెరుగుదలకు అన్ని శాఖల అధికారులు సమష్టిగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ఎల్ నినో కారణంగా రాష్ట్రంలో భూగర్భ జలమట్టాలు తగ్గుతున్నాయని, కరువు పరిస్థితులు నెలకొన్నాయని, ఇలాంటి సమయంలో అందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని,1951 నుంచి 2025 వరకు అనేకసార్లు కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని, ప్రస్తుత పరిస్థితుల్లో నీటి వినియోగం, వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

రైతులకు గిట్టుబాటు ధరలు లభించేలా చూడటంతో పాటు, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు అవసరమని అన్నారు. ధాన్యం మార్కెట్లకు చేరకముందే కొందరు వ్యాపారులు రైతుల పొలాల వద్ద కొనుగోలు చేస్తున్న పరిస్థితులను ప్రస్తావిస్తూ, రైతులకు నష్టం కలగకుండా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని సూచించారు.

ఇరిగేషన్, వ్యవసాయం, వైద్య ఆరోగ్యం తదితర రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని, వాతావరణ మార్పుల ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన ప్రణాళికలు రూపొందించాలని కోరారు. ఈ సమీక్ష సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ వివిధ అంశాలపై ప్రభుత్వ విప్ కు వివరాలను తెలియజేశారు.

స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ డిడి శశికళ, జిల్లా అధికారులు హాజరయ్యారు.

పట్టుదలతో చదివితే ఉన్నత స్థాయికి

విద్యార్థులు 100 శాతం హాజరవ్వాలి

నాణ్యమైన విద్య మెరుగైన వసతులు

కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్, అక్షిత బ్యూరో: మెదక్ జిల్లాలోని టేక్మాల మండల కేంద్రంలోని ప్రభుత్వం జూనియర్ కళాశాలను కలెక్టర్ ప్రతిమ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల సామర్థ్యాన్ని మరియు నిర్మాణంలో ఉన్న సైన్స్ ల్యాబ్లను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాలలో విద్యాబోధన తీరు, విద్యార్థుల హాజరు, మౌలిక వసతులు, అడిగి తెలుసుకున్నారు.వివిధ తరగతులను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి ఉపాధ్యాయుల బోధనా తీరును అడిగి తెలుసుకున్నారు. సైన్స్, గణితం, సాంఘిక శాస్త్రాలతో పాటు హెల్త్‌కేర్, రిటైల్ ఒకేషనల్ కోర్సుల తరగతులను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతంపై ఆరా తీస్తూ, అన్ని తరగతుల్లో వంద శాతం హాజరు నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ముఖ గుర్తింపు హాజరు తప్పని సరి అయన స్పష్టం చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, హాస్టల్ వసతులు, ల్యాబ్ సౌకర్యాలను పరిశీలించారు. ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు తదితర విద్యుత్ పరికరాలు సక్రమంగా పనిచేసేలా చూడాలని, మరమ్మతులు అవసరమైన వాటిని వెంటనే బాగు చేయించాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించిన కలెక్టర్ వారి భవిష్యత్ లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. ఉన్నత స్థాయిలకు చేరుకోవాలనే లక్ష్యంతో క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకోవాలని సూచించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచాలని విద్యార్థులను ప్రోత్సహించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులకు సూచించారు.ఈ తనిఖీలో తహసీల్దార్ తులసీ రామ్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

భూ కబ్జా... పట్టించుకోవట్లే !

మొదటి పేజీ తరువాయి...

ప్రశ్నించారు. సంబంధిత రెవెన్యూ ఇన్ స్పెక్టర్ వెంటనే పరిశీలించి ఇట్టి అక్రమ నిర్మాణాన్ని నిలిపివేసి ప్రజల ఆస్తులను కాపాడాలని నిరంతరం ప్రజల కోసం పోరాటం చేసే మిద్దెల మల్లారెడ్డి డిమాండ్ చేశారు.

నాణ్యమైన వైద్య సేవలు అందాలి

మొదటి పేజీ తరువాయి...

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి, అక్కడ అందిస్తున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, రోగుల నమోదు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది సంఖ్య, వారి హాజరు రిజిస్టర్లను తనిఖీ చేసి, సిబ్బంది విధులకు క్రమం తప్పకుండా హాజరవుతున్నారా లేదా అని ఆరా తీశారు. ప్రతిరోజూ మీ ప్రమాణం యాప్‌లో హాజరు నమోదు చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.మీ

రోజువారీగా ఆసుపత్రికి వచ్చే ఔట్ పేషెంట్ల (ఓపీ) సంఖ్య, రోగుల వివరాలను నమోదు చేస్తున్న విధానం, అభా యాప్‌లో రోగుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ల్యాబ్‌లో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, సేకరించిన నమూనాలను తదుపరి పరీక్షల కోసం ఎక్కడికి పంపిస్తున్నారనే విషయాలను పరిశీలించారు. గర్భిణుల ఏఎన్‌సీ రిపోర్టులను తనిఖీ చేసి, వారికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారా, ప్రసవాలు ఏ ఆసుపత్రుల్లో జరుగుతున్నాయి అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా, పుట్టిన శిశువులకు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం టీకాలు వేస్తున్నారా లేదా అని ఆరా తీశారు.14 సంవత్సరాల బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమం అమలు, ఇప్పటివరకు వ్యాక్సిన్ పొందిన బాలికల వివరాలను అడిగి తెలుసుకున్నారు. డెంగీ జ్వర కేసులు నమోదయ్యాయా, బాధితులకు అందిస్తున్న చికిత్స, వైద్య సేవల గురించి వైద్య సిబ్బందిని ప్రశ్నించారు.

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చూడాలని, ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది సమయపాలన పాటిస్తూ, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, గర్భిణులు, శిశువులు, ఇతర రోగులకు నిరంతరం వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు.

సాధించే వరకు పోరు

మొదటి పేజీ తరువాయి...

చర్యలు మొదలు పెట్టలేదు ఆరోగ్య మంత్రి ప్రస్తావన లేదు, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం చైర్మన్ మల్లురవి, ప్రతిపక్ష నేతలను కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఎన్ హెచ్ ఎం పరిధిలో పనిచేస్తున్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉద్యోగులు గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న వారు సమ్మెకు దిగారు.

చాలీచాలని వేతనాలు భరోసా లేని ఉద్యోగం

తమకు సక్రమమైన వేతనాలు అందడం లేదని సమాన పనికి సమాన వేతనం అందించడం లేదని తమకు ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న తమకు సర్వీస్ గుర్తింపు లేదని తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్నట్లు ఉద్యోగ సంఘం నేతలు తెలిపారు.

వైద్య సేవలు అందగా ప్రజల ఇక్కట్లు

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో గత 18 రోజులుగా వైద్య సేవలు పూర్తిగా స్తంభించిపోయాయి పట్టణ ఆరోగ్య కేంద్రాల ద్వారా వైద్యాధికారి, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు వివిధ హోదాల్లో ప్రజలకు నేరుగా సేవ చేసే అవకాశం ఉండేది చిన్నపిల్లలకు వ్యాక్సిన్లు, టీకాలు మందులు బాలింతలకు, గర్భవతులకు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇస్తూ స్థానికంగా వైద్యం అందిస్తూ వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై స్థానికంగా ఉండే పాఠశాలకు సైతం వైద్య సేవలు అందేవి.

మాట ఇచ్చి దాటవేస్తున్న ప్రభుత్వాలు

ఇటీవల వరంగల్‌లో నూతనంగా ప్రారంభించబోతున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ రెవెన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి సీతక్క, జిల్లా అధికార యంత్రాంగం వైద్య సిబ్బందితో కలిసి వచ్చి దవఖాన పూర్తిస్థాయిలో సిద్ధమైందని దసరాకు ఓపి సేవలు ప్రారంభిస్తున్నట్లు ప్రకటించి వెళ్లిపోయారని వెళ్లిపోయిన మరుక్షణం దవఖాన ప్రారంభించడం మాట దేవుడెరుగు స్థానిక ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామాల్లో సేవలందిస్తున్న వైద్య కేంద్రాలు పూర్తిస్థాయి సమ్మెకు దిగి తమ బాధను ప్రజలకు చెప్పుకుంటున్న ప్రభుత్వం స్పందించక పోవడం పట్ల ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వైద్య శాఖకు జబ్బు

ప్రజలకు జబ్బు చేసినప్పుడు వైద్య సేవలు అందించిన డాక్టర్లు ఇతర సిబ్బంది తమ జీవితాలు

దుబ్బరంగా ఉన్నాయని వాడినచక్కదిద్దుకునేందుకు ఆరోగ్య శాఖను చికిత్స చేసి మరమ్మత్తులు చేసుకోవాలని రోడ్లమీదకి ఎక్కారని దీనిని వెంటనే పరిష్కారం చేయకపోతే రాబోవు కరువు పరిస్థితుల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురై వైద్య సేవలు అందగా ప్రజల ప్రాణానికి ముప్పు వాటిల్లే పరిస్థితులు నెలకొన్నాయని ప్రభుత్వం వెంటనే స్పందించి ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయాలని పట్టణ ప్రాంత గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

డంపింగ్ యార్డ్ సమస్యకు విముక్తి

మొదటి విడతగా 17 కోట్ల నిధులు మంజూరు

కరీంనగర్ అక్షిత బ్యూరో: కరీంనగర్ నగరవాసులను దశాబ్ద కాలంగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న డంపింగ్ యార్డ్ దుర్గంధం, కాలుష్య సమస్యకు ఎట్టకేలకు శాశ్వత పరిష్కారదిశగా అడుగులు లభించింది. “డంపింగ్ యార్డ్‌కు ఇక బై.. బై..” అని చెప్పే రోజు రానే వచ్చింది.గతంలో కరీంనగర్ పర్యటన సందర్భంగా నగర ప్రజలకు ఇచ్చిన మాటను కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ నిలబెట్టుకున్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ నిరంతర కృషి, పట్టుదలతో ఈ సుదీర్ఘ సమస్యకు విముక్తి కోసం ముందడుగు డంపింగ్ యార్డ్‌లోని వ్యర్థాల తొలగింపు (బయో మైనింగ్), నగర పారిశుద్ధ్య ఆధునీకరణ కోసం స్వచ్ఛ భారత్ మిషన్ కింద కేంద్ర ప్రభుత్వం మొదటి విడతగా రూ. 17 కోట్ల నిధులను మంజూరు చేసింది.

“”మాట నిలబెట్టుకున్న ‘కమలం’ పార్టీ””

కరీంనగర్ ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల కరీంనగర్ పర్యటనకు వచ్చిన సందర్భంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ సమస్య తీవ్రతను గ్రహించి, త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. చెప్పిన మాట ప్రకారమే స్వచ్ఛ భారత్ మిషన్ కింద రూ. 17 కోట్లు విడుదల చేయడంతో కరీంనగర్ ప్రజల నమ్మకాన్ని కమలం పార్టీ నిలబెట్టుకుందని స్థానికులు మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

“”కోతిరాంపూర్ చౌరస్తా లో ఘనంగా సంబరాలు””

దశాబ్దాల నాటి తీవ్రమైన రోగాల బారి నుండి, దుర్గంధం నుండి ఉపశమనం లభించనుండడంతో బిజెపి కార్పొరేటర్ మాసం గణేష్ ఆధ్వర్యంలో డంపింగ్ యార్డ్ సమీపంలో వివిధ వర్గాల ప్రజలు, స్థానికులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా బిజెపి కార్పొరేటర్ మాసం గణేష్ మాట్లాడుతూ కరీంనగర్ ప్రజల దశాబ్దాల కల నెరవేరబోతుందని నగరవాసులకు నరకం చూపించిన డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం సహాయ పడిన కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, బండి సంజయ్ కుమార్, మరియు మేయర్ కోలగాని శ్రీనివాస్ , నగరపాలక సంస్థ ప్రతినిధులకు, అధికారులకు , జిల్లా యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారం కోసం స్వచ్ భారత్ మిషన్ కింద 17 కోట్ల నిధులు మంజూరు కావడం తో.బయో మైనింగ్ ప్రక్రియ శరవేగంగా పూర్తవుతుందని, రానున్న రోజుల్లో 80 కోట్ల నిధులతో డంపింగ్ యార్డ్ కు శాశ్వత విముక్తి లభించనుందని తెలిపారు. అతి త్వరలోనే కరీంనగర్ పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన సుందర నగరంగా మారడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

“డంపింగ్ యార్డ్ విషయంలో బిఆర్ఎస్ ఇంకా రాజకీయాలు చేస్తున్నందుకు సిగ్గుండాలి””

డంపింగ్ యార్డ్ విషయంలో అనవసర రాజకీయాలు చేస్తున్న బిఆర్ఎస్ పార్టీకి సిగ్గు ఉండాలని కార్పొరేటర్ మాసం గణేష్ ఘాటుగా విమర్శించారు. గత పదేళ్లు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉందని , కరీంనగర్ మూడుసార్లు ఎమ్మెల్యే , రాష్ట్ర మంత్రిగా పనిచేసిన గంగుల కమలాకర్ డంపింగ్ యార్డ్ తరలింపు విషయంలో నిర్లక్ష్యం గా వ్యవహరించి ఇప్పుడు రాజకీయాలు చేస్తున్నందుకు సిగ్గుతో తలదించుకోవాలన్నారు. కరీంనగర్ డంప్ యార్డ్ ను మరణ శాసనమ్ ల తయారు చేసింది ఎవరని. గత దశాబ్ద కాలంగా డంపింగ్ యార్డ్ సమస్య కోసం ప్రజలంతా శాశ్వతంగా పరిష్కారానికి మార్గాలు చూపమని కోరితే , కేటీఆర్ కెసిఆర్ వచ్చినప్పుడల్లా అర్ధారత్రుళు ౣ అరెస్ట్ లు చేసి నియంత పాలన కొనసాగించారన్నారు.పార్టీ జెండాలు పక్కన పెట్టి ప్రజల అరోగ్యం, జీవితాన్ని కాపాడుకోవడానికి గత బిఆర్ఎస్ ను ప్రాధేయపడితే చేసింది ఏంటి . ప్రశ్నిస్తే గత బి ఆర్ ఎస్ నాయకులతో అక్రమ కేసులు పెట్టింది వాస్తవం కాదా..అని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కృషితో ఇప్పుడు డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారమైతే చూసి ఓర్వలేక మళ్ళీ చిల్లర రాజకీయలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.. ఇకనైనా బి ఆర్ ఎస్ నేతలు పనికిమాలిన రాజకీయాలు మానుకొవాలనీ హెచ్చరించారు. నగర ప్రజల నమ్మకాన్ని బిఆర్ఎస్ పూర్తిగా కోల్పోయిందని , ప్రజల నమ్మకంతోనే బల్దియా ఎన్నికల్లో బీజేపీ కి మద్దతుగా నిలిచారని, ప్రజలు బిజెపి పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయకుండా అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తుంటే జీర్ణించుకోలేని స్థితిలో బిఆర్ఎస్ ఉందన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ తన బుద్ధిని మార్చుకోవాలని హితవు పలికారు . ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు ఏపీపీ చంద్ర, తోట అనిల్ , మ్యకల వెంకటేష్ , వివిధ డివిజన్ ప్రజలు , ఆటోనగర్ ప్రజలు, ఆటో యూనియన్ నాయకులు బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

రిటైర్డ్, మృతిచెందిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కల్పించాలి

నవంబర్ 5 నుంచి సమ్మెకు దిగుతామని సీఐటీయూ హెచ్చరిక

రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో: సిరిసిల్ల మున్సిపల్ కార్మికుల దీర్ఘకాలిక సమస్యల ను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో అధికారులు, పాలకవర్గం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్మెంట్ పొందిన కార్మికుల స్థానంలో, విధి నిర్వహణలో లేదా ఇతర కారణాలతో మరణించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మికులకు అవసరమైన గ్లౌజులు సబ్బులు, నూనె, సర్ఫ్, బూట్లు సకాలంలో అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విధులు నిర్వహిస్తున్న కార్మికులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని పేర్కొన్నారు. కార్మికుల సమస్యలను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం లభించడం లేదని వారు తెలిపారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, పాలకవర్గం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే నవంబర్ 5వ తేదీ నుంచి సమ్మె చేపడతామని సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు హెచ్చరించారు. కార్మికుల సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి న్యాయం చేయాలని వారు కోరారు.

చంద్రపూర్ జిల్లాలో విషాదం

జునోనా అటవీ ప్రాంతంలో పులి దాడిలో వెదురు నరికే కూలి మృతి

చంద్రపూర్, అక్షిత న్యూస్ : చంద్రపూర్ జిల్లాలోని అటవీ అభివృద్ధి సంస్థ (ఫీణజవీ) పరిధిలోని జునోనా అటవీ ప్రాంతంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. అడవిలో వెదురు నరికే పనికి వెళ్లిన ఓ కూలిపై పెద్దపులి అకస్మాత్తుగా దాడి చేసి పొట్టనబెట్టుకుంది. ఈ ఘటన స్థానికంగా మరియు అటవీ కూలీలలో తీవ్ర కలకలం రేపింది.

వివరాల్లోకి వెళ్తే..

మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని బాలాఘాట్ ప్రాంతానికి చెందిన కలమ్‌సింగ్ ఉయికే (48) జునోనా అటవీ ప్రాంతంలో వెదురు నరికే కూలీగా ఉపాధి పొందుతున్నాడు. ఎప్పటిలాగే తోటి కూలీలతో కలిసి అడవిలోకి వెళ్లిన కలమ్‌సింగ్ ఉయికే.. వెదురు నరికే పనిలో నిమగ్నమై ఉన్న సమయంలో పెద్దపులి ఒక్కసారిగా ఆయనపై పంజా విసిరింది.

పులి అకస్మాత్తుగా దాడి చేయడంతో తేరుకునే లోపే ఆయన తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.

భయాందోళనలో అటవీ కూలీలు..

సంఘటన గురించి సమాచారం అందుకున్న వెంటనే అటవీశాఖ అధికారులు మరియు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు.

ఈ ప్రాంతంలో పులుల సంచారం ఎక్కువగా ఉండటంతో, అడవిలోకి వెళ్లే వెదురు నరికే కూలీలు, అటవీ కార్మికులు ప్రాణభయంతో వణికిపోతున్నారు. అటవీ శాఖ అధికారులు ఈ ఘటనపై తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని, మృతుని కుటుంబానికి తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని తోటి

కేటీఆర్‌పై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుంటున్న

మాజీ మంత్రి కొండా సురేఖ

వరంగల్, అక్షిత బ్యూరో: భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పై మంత్రిగా తాను చేసిన వ్యాఖ్యలు రాజకీయ రీత్యా చేసినవే తప్ప వ్యక్తిగతంగా కేటీఆర్ ను గానీ వారి కుటుంబంలో కానీ ఇబ్బందిలు పడేంతగా ఉండేలా చేయలేదని వారికి తన మాటల ద్వారా ఇబ్బందులు తలెత్తితే వాటికి చింతిస్తూ వ్యాఖ్యలను వెనక్కు తీసుకుంటున్నట్లు మాజీ మంత్రి వరంగల్ తూర్పు శాసనసభ్యురాలు కొండా సురేఖ తన అధికారిక ఎక్స్ వేదిక ద్వారా ఆంగ్లంలో ట్వీట్ చేశారు.

దీనిని బట్టి అధికార పార్టీలో ఉన్నప్పుడు ప్రతిపక్షాలపై చేసే విమర్శలకు నిరూపణ ఉండదని అప్పటి పరిస్థితులకు అధిష్టానానికి ఆది నాయకులను మెప్పించేందుకు మాత్రమే వ్యాఖ్యలు ఉంటాయని కొండా సురేఖ వ్యాఖ్యల ద్వారా తేటతెల్లమవుతుంది. రాజకీయ ప్రత్యర్థులు చేసుకునే వ్యాఖ్యలను పూర్తిగా పరిగణలోకి తీసుకోరాదని కిందిస్థాయి శ్రేణులు ప్రజలు గుర్తుంచుకోవాలని అవసరాలకు మాత్రమే వ్యాఖ్యలు ఉంటాయని విషయాన్ని ప్రస్తుత పరిస్థితులు గుర్తు చేస్తున్నాయని అయినప్పటికీ తాను చేసిన వ్యాఖ్యలు నిరాధారణమైనవని గుర్తించి వాటిని ఉపసంహరించుకోవడం కూడా గొప్ప విషయమే రాజకీయాలు ఎప్పుడు ఎలా మారుతాయి పరిస్థితులు నిర్ణయిస్తాయి. కానీ ఇప్పుడు చేసిన వ్యాఖ్యలు మాత్రమే నిజమని నమ్మడం సబబు కాదు వాటితో ప్రజలకు గాని నియోజకవర్గానికి గాని జరిగే మేలు ఏమీ ఉండదు కేవలం రాజకీయ ఆరోపణలు ఉపసంహరణలు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

దేశ భవిష్యత్తుపై విద్యార్థులు అవగాహన ఉండాలి

అక్షిత ప్రతినిధి భూపాలపల్లి: విద్యార్థులు పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా దేశ భవిష్యత్తు, సామాజిక సమస్యలు, జాతీయ అభివృద్ధి వంటి అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని షైన్ హై స్కూల్ కరస్పాండెంట్ భాను చందర్ తెలిపారు..

విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలను, దేశభక్తిని, సామాజిక బాధ్యతను పెంపొందించడంతో పాటు భారతదేశ భవిష్యత్తుపై అవగాహన కల్పించేందుకు టాటా బిల్డింగ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వ్యాసరచన పోటీలో భాగంగా 2047 నాటికి భారతదేశం అనే అంశంపై షైన్ హై స్కూల్ లో విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించారు.

ఈ పోటీలో విద్యార్థులు 2047 నాటికి భారతదేశం ఎలా ఉండాలి, విద్యా రంగంలో సాధించాల్సిన అభివృద్ధి, శాస్త్ర సాంకేతిక రంగాల్లో పురోగతి, పర్యావరణ పరిరక్షణ, మహిళా సాధికారత, ఆర్థిక అభివృద్ధి, యువత పాత్ర వంటి పలు అంశాలపై తమ ఆలోచనలను వ్యాసాల రూపంలో వ్యక్తపరిచారు. ఈ వ్యాసరచన పోటీ విద్యార్థులకు తమ ప్రతిభను చాటుకునేందుకు మంచి వేదికగా నిలుస్తోందని పాఠశాల కరస్పాండెంట్ తెలిపారు..ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే స్ఫూర్తిని నింపుతాయన్నారు.

అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు కావాలి

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి

అక్షిత ప్రతినిధి భూపాలపల్లి: గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు అయ్యేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి సూచించారు.

గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఓటరు నమోదు కార్యక్రమాల పురోగతిపై మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఓటు అమూల్యమైనదని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు బీఆర్ఎస్ పార్టీకి అత్యంత ప్రతిష్టాత్మకమని పేర్కొన్నారు. అర్హులైన పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదు అయ్యేలా నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

ఓటరు నమోదుతోనే బాధ్యత పూర్తికాదని, నమోదు చేసుకున్న ప్రతి ఓటరు ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని కోరారు.

వైఎస్సార్ నగర్ పేదల గుడిసెల

కూల్చివేత అత్యంత దుర్మార్గం

బాధితులకు అండగా నిలిచి పోరాడతాం!

జిల్లా కలెక్టర్, తహసీల్దార్ ఈ స్థలం పై స్పష్టత ఇవ్వాలి

ప్రభుత్వ భూమిని ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం కోసమే ఉపయోగించాలి

బిజెపి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ నాయకురాలు రావు పద్మ రెడ్డి

కాజిపేట్, అక్షిత ప్రతినిధి : కాజీపేటలోని వైఎస్సార్ నగర్‌లో దశాబ్దాలుగా నివాసముంటున్న పేద ప్రజల గుడిసెలను అక్రమంగా, అన్యాయంగా కూల్చివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ నాయకురాలు రావు పద్మ రెడ్డి స్పష్టం చేశారు.

గురువారం కాజీపేట వైఎస్సార్ నగర్‌లో భూ కబ్జాదారులు అక్రమంగా గుడిసెలు కూల్చివేస్తున్నారని సమాచారం అందుకున్న రావు పద్మ రెడ్డి స్థానిక బిజెపి నేతలతో కలిసి స్వయంగా సంఘటనా స్థలానికి చేరుకుని అక్రమ కూల్చివేతలను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కబ్జాదారులకు, బిజెపి నేతలకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది.

అనంతరం రావు పద్మ రెడ్డి మాట్లాడుతూ... "సుమారు 20 ఏళ్లుగా అక్కడ నివాసముంటూ జీవనం సాగిస్తున్న నిరుపేదల బతుకులను ఒక్కసారిగా ఆందోళనలోకి నెట్టేయడం దారుణం. ఇంట్లో యజమానులు లేని సమయం చూసి, ఆకస్మికంగా బయట వ్యక్తులు వచ్చి గుడిసెలను కూల్చివేయడం అత్యంత అమానుష చర్య. అధికార, రాజకీయ అండదండలతోనే ఈ రకమైన దౌర్జన్యాలు జరుగుతున్నాయి. ఇది స్పష్టంగా అధికార యంత్రాంగం పోలీసు శాఖ వైఫల్యానికి నిదర్శనం" అని మండిపడ్డారు.

వైఎస్సార్ నగర్ గుడిసెల వాసులకు తక్షణమే పునరావాసం కల్పించి, తగిన పరిహారం అందించే వరకు పేదల పక్షాన నిలబడి చివరి వరకు పోరాడతామని ఆమె హామీ ఇచ్చారు.

వైఎస్సార్ నగర్ నివాసులకు ఏ చిన్న హాని లేదా అన్యాయం జరిగినా దానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సంపూర్ణ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పేదల పొట్టగొట్టే రాజకీయాలను, అక్రమ కూల్చివేతలను సహించేది లేదని హెచ్చరిస్తూ, బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని రావు పద్మ రెడ్డి స్పష్టం చేశారు.

బిజెపి నాయకులు ఆకుల శ్రీకాంత్ పటేల్, మామిడాల నరేందర్, నర్సింగ్ గౌడ్, భగవాన్ ఉపాధ్యాయ, శ్రావణ్ యాదవ్, శ్రీకాంత్ ముదిరాజ్, కళ్యాణ్, శ్రావణ్,తదితరులు పాల్గొన్నారు.

నీటిని, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలి

క్యాతన్‌పల్లి మున్సిపల్ కమిషనర్ ఏన్. మురళీకృష్ణ

మందమర్రి, అక్షిత ప్రతినిధి: ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలాలు తగ్గిపోయి నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రజలు మంచినీటిని పొదుపుగా వినియోగించాలని క్యాతన్‌పల్లి మున్సిపల్ కమిషనర్ ఏన్. మురళీకృష్ణ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఆదేశాలు, మంచిర్యాల జిల్లా కలెక్టర్ సూచనల మేరకు నీరు, విద్యుత్ వృథాను అరికట్టేందుకు ప్రజలు, ప్రభుత్వ కార్యాలయాల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇళ్లలో, ప్రభుత్వ భవనాల్లో అవసరం లేనప్పుడు నీటి కుళాయిలను తెరిచి ఉంచరాదని, నీటిని వృథాగా పోనివ్వకుండా వినియోగం పూర్తయిన వెంటనే కుళాయిలను మూసివేయాలని పేర్కొన్నారు. పైపులైన్లు, కుళాయిలు, నీటి ట్యాంకుల వద్ద లీకేజీలు గుర్తిస్తే వెంటనే మున్సిపల్ కార్యాలయానికి సమాచారం అందించాలని కోరారు. నీటి సరఫరా కేంద్రాల వద్ద నీరు వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని, బోరుబావుల మోటార్లను అవసరమైనంతసేపే నడిపి వెంటనే నిలిపివేయాలని సూచించారు. వార్డు అధికారులు నీటి వృథాను గుర్తించిన వెంటనే సంబంధిత సిబ్బందికి సమాచారం అందించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరం లేనప్పుడు విద్యుత్ దీపాలు, ఫ్యాన్లు, ఏసీలు, ఇతర విద్యుత్ పరికరాలను ఆఫ్ చేయాలని సూచించారు. కార్యాలయ పనివేళలు ముగిసిన తర్వాత అన్ని విద్యుత్ పరికరాలను పరిశీలించి స్విచ్‌లు ఆఫ్ చేయాలని, పగటిపూట సహజ వెలుతురు అందుబాటులో ఉన్నప్పుడు అనవసరంగా విద్యుత్ దీపాలను వినియోగించరాదన్నారు. విద్యుత్ వృథాను గుర్తిస్తే సంబంధిత మున్సిపల్ అధికారులకు తెలియజేయాలని కోరారు. క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలందరూ నీరు, విద్యుత్ పొదుపులో భాగస్వాములు కావాలని కమిషనర్ ఏన్. మురళీకృష్ణ విజ్ఞప్తి చేశారు. విద్యుత్‌ను ఆదా చేద్దాం.. మంచినీటిని సంరక్షిద్దాం.. భావితరాలకు సహజ వనరులను అందిద్దాం అని పిలుపునిచ్చారు.

మాదిగలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలి

గ్రామస్థాయిలో తెలంగాణ ఎంఆర్పీఎస్ బలోపేతానికి కృషి

జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు మాదిగ

కోదాడ అక్షిత ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో చేవెళ్ల డిక్లరేషన్ లో ప్రకటించిన విధంగా మాదిగలకు అభయహస్తం పథకం కింద 12 లక్షల రూపాయలు వెంటనే అందజేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కోదాడ పట్టణంలో నియోజకవర్గ ఇన్చార్జి బచ్చలకూరి నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో జిల్లా ఇన్చార్జి ముక్కంటి మాదిగ తో కలిసి మాట్లాడారు. జాతీయ అధ్యక్షుడు మేడి పాపన్న,రాష్ట్ర అధ్యక్షుడు కేదాసి మోహన్ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ బలోపేతానికి గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయి కమిటీలు వేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అంబేద్కర్ అభయ హస్తం పథకం అమలకు కార్యాచరణ రూపొందించాలని కోరారు. లేనిపక్షంలో మాదిగల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ మేళ్లచెరువు ముక్కంటి ఆధ్వర్యంలో మండల కమిటీలను నియమించారు. కోదాడ మండల ఇంచార్జ్ నార్కట్ల ప్రసాద్ మాదిగ,అనంతగిరి మండల ఇంచార్జ్ కొత్తపల్లి శ్రీనివాస్ మాదిగ, చిలుకూరు మండల ఇంచార్జ్ బొల్లె పోగు రాజేష్ మాదిగ, మునగాల మండల ఇంచార్జ్ లంజపల్లి శ్రీనివాస్ మాదిగ, నడిగూడెం మండల ఇంచార్జ్ కొత్తపల్లి నరహరి మాదిగ, మోతే మండల ఇంచార్జ్ కత్తుల రవి మాదిగ లను నియమించినారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం మాదిగ, జిల్లా కార్యదర్శి బొల్లె పోగు స్వామి మాదిగ, నియోజకవర్గ నాయకులు పిడమర్తి బాబురావు, పట్టణ అధ్యక్షులు ఏర్పుల చిన్ని మాదిగ,బేడా బుడగ జంగాల అధ్యక్షులు సంకుల ముత్తయ్య లు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతులు కల్పించాలి

స్పోర్ట్స్ అరీనాలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

అనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాల నిర్వహణ మెరుగుపర్చాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్, అక్షిత ప్రతినిధి అక్టోబర్ 29: జిల్లాలోని విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెరుగైన వసతులు కల్పించాలని, స్పోర్ట్స్ అరీనాలో క్రీడాకారులకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం నిర్మల్ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించి విద్యాసంస్థలు, క్రీడా ప్రాంగణం, పారిశుధ్య కేంద్రాలు, భూముల రీ-సర్వే పనులను ఆయన పరిశీలించారు.

విద్యార్థుల చదువుపై ప్రత్యేక దృష్టి

సోఫీనగర్‌లోని బాలికల సాంఘిక సంక్షేమ డిగ్రీ కళాశాల వసతిగృహాన్ని తనిఖీ చేసిన కలెక్టర్.. విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, మెరుగైన భద్రత కల్పించాలని సూచించారు.

సెమిస్టర్ పరీక్షల నాటికి సిలబస్ పూర్తిచేసి, విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలన్నారు. ఎంఈసీ విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా ప్రతిభను పరిశీలించారు. బోర్డుపై లెక్కలు చేయించిన ఆయన, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పెన్నులు అందించి అభినందించారు. కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కళాశాలకు వెళ్లే ప్రధాన రహదారి నుంచి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు

దివ్యనగర్‌లోని స్పోర్ట్స్ అరీనాను పరిశీలించిన కలెక్టర్.. క్రీడాకారులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని, షటిల్ బ్యాడ్మింటన్, పికిల్‌బాల్ కోర్టుల వద్ద అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరిసరాల్లో ప్రతిరోజూ పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు.

స్టెరిలైజేషన్ నిబంధనల ప్రకారం చేపట్టాలి

మహాలక్ష్మీవాడ సమీపంలోని అనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్.. జంతువుల స్టెరిలైజేషన్ ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఖానాపూర్, భైంసా ప్రాంతాల్లోనూ ఇలాంటి కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

చెత్త వేర్పాటులో నిర్లక్ష్యం వద్దు

డంప్ యార్డును పరిశీలించిన ఆయన తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి సమర్థవంతంగా నిర్వహించాలని, పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వహించరాదని అధికారులకు స్పష్టం చేశారు.

భూముల హద్దులు స్పష్టంగా గుర్తించాలి

గండిరామన్న నుంచి కమలానగర్ వరకు చేపడుతున్న అటవీ, రెవెన్యూ భూముల రీ-సర్వే పనులను కలెక్టర్ పరిశీలించారు. సర్వేను పకడ్బందీగా నిర్వహించి రెండు శాఖలకు చెందిన భూముల హద్దులను స్పష్టంగా గుర్తించాలని సూచించారు. దీనివల్ల భవిష్యత్తులో భూ వివాదాలను నివారించవచ్చన్నారు.

ఈ పర్యటనలో డీఐఈఓ సురేష్, డీవైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, తహసీల్దార్లు రాజు, ప్రభాకర్, మున్సిపల్ డీఈ హరిభువన్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్ అక్షిత బ్యూరో: నగర పారిశుధ్య నిర్వహణను మరింతగా మెరుగు పరచాలని, సిబ్బంది, కార్మికుల పనితీరును మెరుగు పరుచుకోవాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆదేశించారు. నగరపాలక సంస్థ పారిశుధ్య నిర్వహణలో భాగంగా గురువారం తెల్లవారుజామున మేయర్ నగర పరిశుభ్రత, సిబ్బంది కార్మికుల పనితీరుపై ఆకస్మిక తనిఖీ చేశారు. నగరంలోని 66 డివిజన్ పరిధిలో స్థానిక కార్పోరేటర్ వంగల పవన్ తో కలిసి టవర్ సర్కిల్ ప్రాంతం మొత్తం పాదయాత్రతో సుడిగాలి పర్యటన చేసి పారిశుధ్య పనుల తీరును స్వయంగా పరిశీలించారు. సిబ్బంది పనితీరు పై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు, పరిసర ప్రాంతాల్లో చెత్త వేసే వారిని గుర్తించి రూ. 1000 జరిమానాలు విధించాలని ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సంబంధిత అధికార సిబ్బంది పై కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. మొదటగా నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణతో పాటు టవర్ సర్కిల్, పాత శివాలయం ప్రాంతాల్లో పారిశుధ్య కార్మికుల బయోమెట్రిక్,హాజరు పాయింట్లతో పాటు హాజరు రికార్డులను తనిఖీ చేసి కార్మికుల హాజరును స్వయంగా పరిశీలించారు. విధుల హాజరయ్యే ముందు సిబ్బందితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. నగర పరిశుభ్రత పనుల తీరు, చెత్త సేకరణ విధానంపై ఆరా తీశారు. పారిశుధ్య పనులను మరింత మెరుగ్గా చేసేందుకు కార్మికులు, సిబ్బంది కి సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కార్పోరేటర్ వంగల పవన్, పారిశుధ్య అధికారులతో కలిసి టవర్ సర్కిల్ కమర్షియల్ ప్రాంతంలో సుదీర్ఘంగా పాదయాత్ర చేపట్టారు. వెంకటేశ్వర స్వామి దేవాలయం మొదలుకొని అన్నపూర్ణ కాంప్లెక్స్, టవర్ సర్కిల్, రాజీవ్ చౌక్, పాస్‌పోర్ట్ ఆఫీస్, శనివారం మార్కెట్ రైతు బజార్, పాత శివాలయం తదితర వీధుల్లో వీధి వీధినా తిరుగుతూ పారిశుధ్య నిర్వహణను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ నగర పారిశుధ్య నిర్వహణ అధికారులు, సిబ్బంది, కార్మికుల ప్రధాన బాధ్యత అన్నారు. నిర్దేశిత సమయం ప్రకారం నివాస గృహాలు, ఇతర సముదాయాల వద్ద స్వచ్ఛ ఆటోల ద్వారా డోర్ టూ డోర్ చెత్త సేకరణ జరిగేలా అధికారులు చర్యలు తీస్కోవాలన్నారు. ప్రజలు నిత్యం వివిధ పనుల నిమిత్తం సందర్శించే ప్రాంతమైన టవర్ సర్కిల్ ఏరియాతో పాటు డివిజన్ మొత్తం ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. టవర్ సర్కిల్ ప్రాంత ప్రజలు చుట్టు పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. నగరపాలక సంస్థ స్వచ్ఛ ఆటో కార్మికులకు మాత్రమే చెత్తను వేరు చేసి అందించాలని తెలిపారు. రోడ్డు పరిసర ప్రాంతాల్లో చెత్త వేస్తే మున్సిపల్ చట్ట ప్రకారం జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. చెత్త సేకరణకు స్వచ్ఛ్ ఆటోలు సమయం ప్రకారం వచ్చేలా జవానులు చర్యలు తీస్కోవాలన్నారు. జీవీపి పాయింట్లను జవానులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రధాన నైట్ స్వీపింగ్ కార్మికులు ప్రధాన రహదారులు, రోడ్లను పరిశుభ్రపరిచి ఎక్కడ గార్బేజ్ లేకుండ చూడాలన్నారు. నగర పారిశుధ్య పనులను మరింత మెరుగు పరిచి ప్రజల ఆరోగ్యాన్ని రక్షించాలన్నారు. మురుగునీటి కాలువల్లో చెత్త వేయకుండా అధికారులు, సిబ్బంది జాగ్రత్తలు వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ రాజమనోహార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ స్వామీ, జవానులు నర్సయ్య, శ్రీనివాస్, పారిశుధ్య కార్మీకులు తదితరులు పాల్గొన్నారు.

సేవకు గుర్తింపు..

బోరిగామ సర్పంచ్ కు కేంద్రం ఆహ్వానం

అదిలాబాద్/ ఇచ్చోడ అక్షిత న్యూస్: గ్రామీణ ప్రాంతా ల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తు న్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ వారిని చైతన్యం పరుస్తూ గ్రామానికి ఆ సర్పంచ్ చేస్తున్న సేవలకు తగిన గుర్తింపు లభించింది. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక ఆహ్వానం అందింది. అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని బోరిగామ గ్రామ అభివృద్ధికి, అర్హులకు ప్రభుత్వ పథకాలు అందించేలా సర్పంచ్ ఆసిఫ్ ఖాన్ చేస్తున్న సేవలకు కేంద్ర ప్రభుత్వం గుర్తిం చింది. ఈ నెల 31 న గుజ రాత్ రాష్ట్రంలోని కవాడీ యా నిర్వహిస్తున్న రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమా నికి ప్రధాని నరేంద్ర మోడీ సమ క్షంలో బోరిగామ సర్పంచ్ పాల్గొననున్నారు. ఉమ్మడి అదిలాబాద్ జిల్లా నుంచి బోరిగామ సర్పంచ్ ఆసిఫ్ ఖాన్ కు మాత్రమే అరుదైన అవకాశం దక్కడం విశేషం. సర్పంచ్ తో పాటు, గ్రామాని కి, గుర్తింపు లభించడం పట్ల గ్రామస్తు లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థులు సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

జై కేసారం జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన...

చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు...

చౌటుప్పల్ సీఐ డి.సతీష్ రెడ్డి

చౌటుప్పల్/ అక్షిత న్యూస్: విద్యార్థులు సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని చౌటుప్పల్ సీఐ దేవిరెడ్డి సతీష్ రెడ్డి తెలిపారు. గురువారం చౌటుప్పల్ మండలం, పంతంగి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలోని విద్యార్థులకు సిఐ డి.సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో సైబర్ నేరాలు,యాంటీ ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... విద్యార్థులకు ఆన్లైన్ మోసాలు, ఫేక్ కాల్స్, నకిలీ లింకులు, ఓటీపీ లు,సోషల్ మీడియా మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం ఓటిపిలు వంటి గోప్యమైన సమాచారాన్ని ఎవరి తోను పంచుకోవద్దని హెచ్చరించారు. అపరిచిత నెంబర్ల నుండి ఓటిపి చెప్పమని అడిగితే ఎట్టి పరిస్థితుల్లో చెప్పవద్దని విద్యార్థులకు తెలిపారు.అదేవిధంగా విద్యాసంస్థలు ర్యాగింగ్ పూర్తిగా నిషేధించబడిందని, స్నేహపూర్వక వాతావరణంలో విద్యనభ్యసిస్తూ సహ విద్యార్థులను కూడా గౌరవించాలని సూచించారు. సైబర్ నేరాలు లేదా ర్యాగింగ్ కు సంబంధించిన ఘటనలు ఎదురైనప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విద్యార్థులకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని, చరవాణిలకు దూరంగా ఉండి గొప్ప చదువులు చదివి ఉన్నత స్థానంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈటల పాదయాత్రకు బీసీ జేఏసీ నేతల మద్దతు

మేడ్చల్, అక్షిత ప్రతినిధి: జవహర్ నగర్ డంపింగ్ యార్డు ను తరలించాలని డిమాండ్ చేస్తూ మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ జన సంకల్ప పాదయాత్ర కు నాయకులు మద్దతు తెలిపారు. కీసరలో నిర్వహించిన పాదయాత్రలో జాతీయ విద్యార్థి సంఘం అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ రమేష్ గౌడ్, మహేందర్ గౌడ్, గౌతం, బీసీ జేఏసీ సంఘం నాయకులు పాల్గొన్నారు. ఎంపీ ఈటల ను కలిసిన నాయకులు శాలువాతో సన్మానించి ఆయనతో పాటు పాదయాత్రలో పాల్గొన్నారు.

ఆదర్శ రైతుగా మూల వెంకటరెడ్డికి అవార్డు

మునగాల అక్షిత న్యూస్: హైదరాబాద్ హైటెక్ సిటీ శిల్పకళా వేదికలో గురువారం నిర్వహించిన కిషన్ మహారాజా అవార్డ్స్ - 2026లో మునగాల మండల పరిధిలోని నారాయణగూడెం గ్రామని కి చెందిన రైతు మూల వెంకటరెడ్డి జిల్లా ఆదర్శ రైతుగా అవార్డు అందుకున్నారు

వైస్ టీవీ డిజిటల్ ఆధ్వర్యంలో జిల్లాల వారీగా ఎంపిక చేసిన ఆదర్శ రైతులకు ఈ అవార్డులను ప్రదానం చేశారుఅవార్డు గ్రహీత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా నుంచి ఆదర్శ రైతుగా అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారుఒక రైతుగా నాకు గుర్తింపు రావడం గర్వంగా ఉంది వైయస్ టీవీ డిజిటల్ వారికి నన్ను అవార్డుకు ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, వైస్ టీవీ యాంకర్ రాములమ్మ తదితరులు పాల్గొని శాలువాషీల్డ్ బహుమతితో సత్కరించారు

జాతీయ జర్నలిస్టుల పురస్కారం--2026 అందుకున్న ధనుష్

అవార్డు రావడం పట్ల మరింత బాధ్యత పెరిగింది

వనపర్తి అక్షిత ప్రతినిధి : జర్నలిస్టుల జాతీయ పురస్కారం అందుకోవడంపై మరింత బాధ్యత పెరిగిందని, జర్నలిస్టుల సంక్షేమం కోసం తన వంతుగా కృషి చేస్తానని, ధనుష్ అన్నారు. గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లాలో ఎం.వి. రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రదానం చేసిన జాతీయ జర్నలిస్టుల పురస్కారం--2026ను దళిత్ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర వర్కింగ్ కార్యదర్శి ధనుష్ అందుకున్నారు. ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు మోహన్ కృష్ణ, మాజీ డీఐజీ శ్రీనివాస్ చేతుల మీదుగా, ధనుష్ తో పాటు, దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్, ప్రధాన కార్యదర్శి అంకూర్ డేవిడ్, ఉపాధ్యక్షులు మీసాల ఎల్లేష్ లు ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ధనుష్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి, హక్కుల సాధన కోసం ఎన్నో పోరాటాలు చేస్తున్నందుకు ఈ పురస్కారం లభించిందని తెలిపారు. ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులోనూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తానని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం చేస్తున్న సేవలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

పట్టభద్రులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

నెక్కొండలో ఓటరు నమోదు కేంద్రం ప్రారంభం

తొలిరోజే వందకు పైగా ఓట్ల నమోదు

కేంద్రంలో అందుబాటులో ఉచిత సేవలు

నర్సంపేట అక్షిత ప్రతినిధి: రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నెక్కొండలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఓటరు నమోదు కేంద్రాన్ని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్ రెడ్డి ప్రారంభించారు. మండల ఎమ్మెల్సీ కన్వీనర్ అంబాల సుధీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో తొలిరోజే వందకు పైగా పట్టభద్రులు తమ ఓటును నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా రాణాప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడే వారికి పట్టభద్రులు మద్దతు తెలపాలని కోరారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం, చట్టసభల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచే అభ్యర్థిని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.

ఇంకా ఓటు నమోదు చేసుకోని పట్టభద్రులు స్థానికంగా ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ నమోదు ప్రక్రియలో ఎలాంటి సాంకేతిక ఇబ్బందులు ఎదురైనా, పార్టీ కార్యకర్తలు అందుబాటులో ఉండి ఉచితంగా నమోదు చేయిస్తారని తెలిపారు. అర్హులైన పట్టభద్రులందరూ తమ భవిష్యత్తు కోసం తప్పకుండా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఓటు నమోదులో సందేహాలుంటే నాయకులు నాయిని అశోక్(9701053729), అంబాల సుధీర్(9885984120)లను సంప్రదించవచ్చని నిర్వాహకులు తెలిపారు.

నమోదుకు అవసరమైన పత్రాలు: కేంద్రానికి వచ్చి ఆన్‌లైన్‌లో ఓటు నమోదు చేసుకునే వారు కనీసం మూడేళ్ల క్రితం పూర్తి చేసిన డిగ్రీ సర్టిఫికెట్(ప్రొవిజనల్ లేదా కాన్వొకేషన్), ఆధార్ కార్డు, సాధారణ ఓటరు గుర్తింపు కార్డు(ఎపిక్ కార్డ్), పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతో పాటు ఓటీపీ కోసం మొబైల్ ఫోన్‌ను వెంట తీసుకురావాలి.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నియోజకవర్గ కో-కన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి, నెక్కొండ మండల అధ్యక్షురాలు నాయిని అనూష అశోక్, మండల ఇన్‌చార్జి కుడికాల శ్రీధర్, నర్సంపేట మాజీ కౌన్సిలర్ జుర్రు రాజుయాదవ్, నాయకులు దామచర్ల రామారావు, రాంపల్లి రాజగోపాల్, అంబాల రాంగోపాల్, పసుల అశోక్, రాపాక సందీప్, లావుడియా శ్రీనివాస్, మైబు నాయక్, కాజా పాషా, యువమోర్చా జిల్లా కార్యదర్శి అచ్చ దయాకర్, ఉపాధ్యక్షులు కొంకిస విగ్నేష్ గౌడ్, నెక్కొండ, నర్సంపేట, నల్లబెల్లి మండలాల యువమోర్చా అధ్యక్షులు కుడికాల సుధీర్, గోస్కుల సందీప్, తిమ్మాపురం శివ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్‌ను వెంటనే కరువు మండలంగా ప్రకటించాలి

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి

కరీంనగర్ అక్షిత బ్యూరో: పంటలు లేక, తీవ్రమైన నీటి కరువుతో అల్లాడుతున్న తిమ్మాపూర్ మండలాన్ని ప్రభుత్వం వెంటనే "కరువు మండలం"గా ప్రకటించి, నష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. తిమ్మాపూర్ మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ మండల బిజెపి శాఖ అధ్యక్షులు చింతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట హైదరాబాద్ రాజీవ్ రహదారి వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి శ్రేణులు రాష్ట్ర ప్రభుత్వానికి , స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాస్తారోకో వల్ల రాజీవ్ రహదారిపై ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలగడంతో పోలీసులు జోక్యం చేసుకొని బిజెపి నాయకులను కార్యకర్తలతో రాస్తారోకో విరమింప చేశారు. అనంతరం బిజెపి నేతలు మండల తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల ప్రకటనపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "మండలంలో నీటి కరువు రావడం వల్ల రైతులు సాగుకు దూరమై తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని ,పంటలు ఎండిపోయి రైతులు కన్నీరు మున్నీరు అవుతుంటే, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి ఏం చేస్తున్నారు? నియోజకవర్గంలో తాండవిస్తున్న కరువు పరిస్థితులు, రైతుల అవస్థలు ఎమ్మెల్యే కంటికి కనిపించడం లేదా" అని ఆయన సూటిగా ప్రశ్నించారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో తిమ్మాపూర్ మండలం లేకపోవడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వం కరువు మండలాల జాబితాను కేవలం మొక్కుబడిగా మాత్రమే ప్రకటించిందన్నారు. కరువు మండలాలను ఎంపిక చేయడానికి ఉపయోగించిన అధికారిక గణాంకాలు సరిగా లేవనీ,జాబితాను చూస్తే ఇది ఎంత అశాస్త్రీయంగా తయారుచేశారో అర్థమవు తోందనీ ఘాటుగా వ్యాఖ్యానించారు..తీవ్రమైన లోటు వర్షపాతం నమోదు కావడం, పొలాలన్నీ బీళ్లుగా మారి రైతులు నీటికి తల్లడిల్లుతున్నా ఆ మండలాలను జాబితాలో చేర్చకపోవడం బాధాకరమన్నారు. మానకొండూరు నియోజకవర్గంలో అనేక మండలాల్లో అత్యల్ప వర్షపాతం నమోదై , సాగునీరు లేక తీవ్ర కరువు పరిస్థితులు తలెత్తాయన్నారు. ఆయా మండలాలు కరువు జాబితాలోకి వచ్చే అర్హత కలిగి ఉన్నాయనీ, . అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయికి వచ్చి రైతులతో మాట్లాడితేనే అసలు వాస్తవాలు తెలుస్తాయన్నారు. ముఖ్యంగా ఆ మండలాలను తక్షణమే కరువు మండలంగా ప్రకటించాలనీ, ఎండిపోయిన పంటలకు తగిన నష్టపరిహారం చెల్లించడంతో పాటు, రైతాంగానికి వెంటనే ప్రత్యామ్నాయ సాగునీటి సౌకర్యాలు కల్పించాలనీ ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. నియోజకవర్గ ప్రజాప్రతినిధులు రాజకీయ లబ్ధిని, రాజకీయ ప్రయోజనాలను పక్కన పెట్టి, వాస్తవికత ఆధారంగా కరువు ప్రభావిత రైతులకు భరోసా కల్పించే చర్యలు చేపట్టాలనీ,

రైతుల సమస్యలపై ప్రభుత్వం స్థానిక ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించకపోతే, బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. తక్షణం తిమ్మాపూర్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, మాజీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి, జిల్లా నాయకులు,పలువురు మండల నాయకులు రైతులు పాల్గొన్నారు.

విద్యాసంస్థలలో అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మందమర్రి, అక్షిత ప్రతినిధి: ప్రభుత్వ విద్యా సంస్థలలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం కాసిపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. వంటశాలను పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసరాలను వినియోగించాలని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి, విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రేకులగూడలోని ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను మండల పంచాయతీ అధికారి సబ్దర్ అలీతో కలిసి సందర్శించి, పాఠశాలలోని సౌకర్యాలను పరిశీలించారు. తాండూర్ మండలంలోని తంగళ్లపల్లి గ్రామంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న డి.ఎ. జుగా వసతి గృహ నిర్మాణ పనులను పరిశీలించి, నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, విద్యార్థులందరూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి, నూతనంగా నిర్మిస్తున్న భోజనశాల పనులను పరిశీలించారు. వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వంటశాలను తనిఖీ చేసి, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించిన సందర్భంగా, విద్యార్థులకు సరైన విద్యా వాతావరణం కల్పించడంలో నిర్లక్ష్యం వహించినట్లు గుర్తించి, సంబంధిత స్పెషల్ ఆఫీసర్‌కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. అనంతరం బెల్లంపల్లిలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనుల పురోగతిని పరిశీలించి, నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి నియోజకవర్గ పరిధిలోని తహసిల్దార్లతో సమావేశం నిర్వహించారు. భూభారతి, భూదాన్ భూములు, రెవెన్యూ సంబంధిత అంశాలు తదితర అంశాలపై సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, రెవెన్యూ సమస్యలను నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని, చేపట్టిన పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్నినో ప్రభావం నీటి కష్టాలు

లీటరు నీటికి ఐదు లీటర్లు వృధా, వాటర్ ప్లాంట్లలో యోగ్యత గల వాటిని అధికారులు గుర్తించాలి

కరువు రీత్యా ఈస్టారీతిన ధరలు పెంచకుండా నియంత్రణ విధించాలి

నీరు సహజ సంపద అందరిది కొందరి స్వార్థానికి ప్రజలు ఇబ్బందులు పడొద్దు

వరంగల్, అక్షిత బ్యూరో: ఎల్నినో విపత్తు నేపథ్యంలో నగరాల్లో గ్రామాల్లో వెలిసిన వాటర్ ప్లాంట్ లు పట్ల అధికారి యంత్రాంగం చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. అతి త్వరలో దాని ప్రభావం వల్ల భూగర్భ జలాలు అడుగంటి నీటి ఎద్దడి ఏర్పడబోతుందని వాతావరణ శాఖ ప్రపంచం మొత్తం చెబుతున్న క్రమంలో ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో వెలసిన అధికార,అనధికార వాటర్ ప్లాంట్ లు కరువుతో అల్లాడే ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసేందుకు సిద్ధమవుతున్నాయి.

ప్రభుత్వ అధికారులు వాటర్ ప్లాంట్లను వాటి పనితీరును పరిశీలించి వాటర్ త్రాగేందుకు అనుకూలంగా ఉన్నదా లేదా అనే విషయాలను ధ్రువీకరించాల్సిన అవసరం ఆసన్నమైంది. ఒక లీటర్ నీటిని తయారు చేసేందుకు వాటర్ ప్లాంట్లు భూగర్భం నుండి ఐదు లీటర్ల నీటిని బయటికి వృధా చేసే పరిస్థితులు ఉంటాయని నిపుణులు తెలుపుతున్నారు. అసలే కరువు ఆపై ప్యూరిఫై చేస్తూ ఉండడంతో ఎక్కువ నీరు వృధా అయ్యే పరిస్థితిలు దాపురించినాయి ఈ రకమైన పరిస్థితుల్లో అరాకొరగా లభిస్తున్న నీటిని వృధా చేయడం వల్ల నీటి లభ్యత ఇంకా కష్టతరమవుతుంది దీనిని అధికార యంత్రాంగం గమనించి వాటర్ ప్లాంట్ లు ప్రజలకు

అవసరమా లాభమా నష్టమా అనే విషయాలను నిశితంగా పరిశీలించి వాటి యోగ్యతను నిర్ధారించవలసిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

ప్రజలకు అందుబాటు ధరలలో భూగర్భ జలాలకు నష్టం కలగకుండా మంచినీటి సరఫరా ఉండేలా అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి నీటి లభ్యతను ఒడిసి పట్టుకొని ఎక్కువ నష్టం జరగకుండా నీటిని రక్షించేందుకు చర్యలు చేపట్టాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్యూరిఫైడ్ కార్పొరేషన్ మంచినీరు లీకేజీల ద్వారా వృధా అవుతున్నదని చాలా వరకు డ్రైనేజీల్లో ఉన్నటువంటి మంచినీటి పైప్లైన్ల ద్వారా నీరు వృధా అవుతుందని దీనిని అధికారులు గమనించి మరమ్మత్తులు చేసి నీటి నష్టాలను తగ్గించాలని గ్రేటర్ వరంగల్ ప్రజలు కోరుతున్నారు.

అఖిల భారత పద్మ బ్రాహ్మణ సంఘము శాశ్వత మార్గదర్శకులుగా వర్కాల సూర్యనారాయణ

చౌటుప్పల్ / అక్షిత న్యూస్: అఖిల భారత పద్మ బ్రాహ్మణ సంఘము శాశ్వత మార్గదర్శకులుగా చౌటుప్పల్ మండలం, కొయ్యలగూడెం గ్రామానికి చెందిన వర్కాల సూర్యనారాయణ ని ఎన్నుకోవడం జరిగింది. అఖిల భారత పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘము గురువారం తిరుపతి లోని పద్మశాలి అన్నదాన సత్రంలో నిర్వహించిన సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ సమావేశం లో పురోహిత సంఘము అధ్యక్షులు బ్రహ్మశ్రీ డా. కేశవమూర్తి ఆధ్వర్యంలో ఎన్నికల అధికారులు గా బ్రహ్మశ్రీ గుర్రం బొజ్జన్న పంతులు తిరుపతి అన్నదాన సత్రం అధ్యక్షులు శివ సత్యనారాయణ. అన్నసత్రముల కార్యదర్శి తుమ్మ సత్యనారాయణ పురోహిత సంఘము సలహాదారులు చిందం రాధకృష్ణ, జయరాజ్, ల ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. శాశ్వత మార్గదర్శకులుగా ఎన్నికైన వర్కాల సూర్యనారాయణ ను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

నరకాసుర వధ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

అధికారులు, కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, అక్షిత బ్యూరో: దీపావళి పండుగ సందర్భంగా నవంబర్ 6, 2026న వరంగల్‌లోని ఉర్సు రంగలీల మైదానంలో నిర్వహించనున్న నరకాసుర వధ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు తగిన సౌకర్యాలు కల్పించడంతోపాటు శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ కవిత, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, డీఆర్వో విజయలక్ష్మి, వరంగల్ ఆర్డీవో సుమ, ఆర్అండ్‌బీ ఈఈ రాజేందర్, డీఎంహెచ్‌వో రాజిరెడ్డి, సంబంధిత శాఖల అధికారులు,ఉత్సవ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

ఆకస్మికంగా పాలేన్నారం ఉన్నత పాఠశాల పరిశీలన

పనితీరు బాగుందన్న ఇన్స్పెక్షన్ టీం కన్వీనర్ పందిరి నర్సిరెడ్డి

చిలుకూరు, అక్టోబర్ 29,:(అక్షిత న్యూస్) చిలుకూరు మండలం పాలే అన్నారం గ్రామ ఉన్నత పాఠశాలను జిల్లా ప్యానల్ ఇన్స్పెక్షన్ టీం కన్వీనర్ పందిరి నర్సిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన పాఠశాల ఆవరణ అంతా కలయదిరుగుతూ పరిసరాల ను పరిశీలించి . పాఠశాల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ , అకాడమిక్ అంశాలపై సూచనలు చేశారని ప్రధానోపాధ్యాయుడు పిల్లుట్ల వీరస్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీ మెంబర్స్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూమిని రీసర్వే నిర్వహించి రైతులకు అండగా ఉంటాం

రైతుల భూ సమస్యల పరిష్కారానికి రి సర్వే

రీ సర్వేపై ఎలాంటి అపోహలొద్దు

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ అక్షిత బ్యూరో: రీ సర్వే పై గ్రామ ప్రజలకు ఎలాంటి అపోహలు వద్దని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ గ్రామ ప్రజలకు సూచించారు. టేక్మాల్ మండలంలోని ఏక్లాస్ పూర్ గ్రామంలో గురువారం నిర్వహించిన భూభారతి భూముల రీ సర్వే గ్రామసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మాట్లాడుతూ.. మీ గ్రామంలో నిర్వహించబోయే భూభారతి రి సర్వే గురించి ఎలాంటి అపోహలు వద్దన్నారు. రీ సర్వే వల్ల గ్రామంలోని భూములకు పటిష్టంగా హద్దులు నిర్ణయించబడుతుందన్నారు. గ్రామంలో ఉన్న 718 ఎకరాల్లో సర్వే నిర్వహించి ఎలాంటి భూ సమస్యలు ఉన్న 60 రోజుల ముందు నోటీసులు ఇచ్చి పరిష్కరిస్తామని గ్రామస్తులకు తెలిపారు.

ముందుగా గ్రామ సరిహద్దులు , గ్రామకంఠం, ఫారెస్ట్, అసైన్డ్, చెరువు,కుంట భూముల అనంతరం పట్టా భూములను సర్వే నిర్వహించి భూ తగాధాలు లేకుండా తీర్చిదిద్దుతామన్నారు. రైతుల భూ సమస్యల పరిష్కారానికి రి సర్వే మంచి కార్యక్రమం అని తెలిపారు.

స్థానిక ప్రజల సహకారంతో గ్రామంలో ఉన్న భూమిని రీసర్వే నిర్వహించి రైతులకు అండగా ఉంటామన్నారు.ఏ,డి సర్వే కిషన్ మాట్లాడుతూ.. గ్రామంలో వారం రోజుల్లో ఈ సర్వే ను ప్రారంభిస్తామని, ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు పలకాలన్నారు. ప్రతి భూకమతానికి పక్కాగా హద్దులు నిర్ధారించడానికి రీసర్వే అన్నారు. ఆర్ డి వో రమాదేవి మాట్లాడుతూ.. రీ సర్వే గురించి ఎలాంటి సమస్యలున్న అధికారులు పరిష్కరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్, తులసీరామ్ ,సర్పంచ్,ప్రజలు పాల్గొన్నారు.

పదో తరగతి మెమో, ఇతర పత్రాలు ఉన్న బ్యాగ్ మిస్సింగ్

నేలమర్రి నుంచి మునగాల వెళ్తుండగా బ్యాగ్ పోగొట్టుకున్న పవన్

బ్యాగ్ దొరికితే సమాచారం ఇవ్వాలని బాధితుడి విజ్ఞప్తి

మునగాల అక్షిత న్యూస్: నేలమర్రి, అక్టోబర్ 29: మాడోజు పవన్తండ్రి కనకచారినేలమర్రి గ్రామానికి చెందిన వ్యక్తి, ఈ ఏడాది ఆగస్టు 2వ తేదీన ద్విచక్ర వాహనంపై నేలమర్రి గ్రామం నుంచి మాదారం మీదుగా మునగాల వెళ్తుండగా మార్గమధ్యంలో తన బ్యాగ్‌ను పోగొట్టుకున్నారు

ఆ బ్యాగులో పదో తరగతి మెమోతో పాటు మరికొన్ని ముఖ్యమైన పత్రాలు ఉన్నాయని తెలిపారు బ్యాగ్ పోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయనిఎవరైనా బ్యాగ్‌ను గుర్తించినా లేదా దాని గురించి సమాచారం తెలిసినా తనకు అందించి సహకరించాలని పవన్ కోరారుబ్యాగ్ దొరికిన వారు లేదా సమాచారం తెలిసిన వారు 9908978308, 9989616545 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు

పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి

చౌటుప్పల్ /అక్షిత న్యూస్: ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులందరూ ఓటర్లుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటరు నమోదు ప్రక్రియపై విస్తృత అవగాహన కల్పించాలని కార్యకర్తలకు,నాయకులకు ఆయన సూచించారు. అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటు నమోదు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రైల్వే సైడింగ్ పనులపై జీఎం శ్రీనివాసులు తనిఖీ

మందమర్రి, అక్షిత ప్రతినిధి: సింగరేణి మందమర్రి ఏరియాలోని కేకే-1 కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ (సీహెచ్‌పీ), రైల్వే సైడింగ్ పనులను జీఎం (ఈ అండ్ ఎం/సీహెచ్‌పీ కార్పొరేట్) కే. శ్రీనివాసులు గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మందమర్రి ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ, ఇతర అధికారులు ఆయనకు స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.అనంతరం కేకే-1 సీహెచ్‌పీని సందర్శించిన శ్రీనివాసులు బొగ్గు హ్యాండ్లింగ్ పనులు, యంత్రాల నిర్వహణ, సాంకేతిక అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్లాంట్ పనితీరు సజావుగా సాగేందుకు అవసరమైన సాంకేతిక మెరుగుదలలు చేపట్టాలని సూచించారు.అనంతరం రైల్వే సైడింగ్ అభివృద్ధి పనులను పరిశీలించి, పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరిస్తూ, నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని సూచించారు. బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాల సాధనకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం జి.ఎల్. ప్రసాద్, మందమర్రి ఏరియా డీజీఎం (ఈ అండ్ ఎం) బాలాజీ భగవతి, కార్పొరేట్ డీజీఎం (ఈ అండ్ ఎం) ఎస్.కె. కరీముల్లా, కేకే ఓసీపీ ప్రాజెక్టు ఆఫీసర్ రాంబాబు, డీజీఎం (పర్సనల్) సీహెచ్. అశోక్, డీజీఎం (సివిల్) మదీనా భాష తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో గొర్రెలు,మేకలకు నీటి తొట్లు ఏర్పాటు చేయాలి

పాత తొట్లకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలి

జీఎంపీస్ జిల్లా అధ్యక్షుడు మద్దెపురం రాజు

చౌటుప్పల్ / అక్షిత న్యూస్: ఎల్ నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు, ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశాల నేపథ్యంలో గొర్రెలు,మేకలకు తాగునీటి కొరత ఏర్పడకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మద్దెపురం రాజు డిమాండ్ చేశారు.జిల్లాలోని ప్రతి గ్రామంలో కొత్తగా నీటి తొట్లు ఏర్పాటు చేయడంతోపాటు,ఇప్పటికే ఉన్న పాత నీటి తొట్లకు తక్షణమే మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని కోరారు.గురువారం చౌటుప్పల్ మండల కేంద్రంలో జరిగిన జీఎంపీస్ జిల్లా కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మద్దెపురం రాజు మాట్లాడుతూ... గొర్రెలు,మేకల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్న గొల్ల,కురుమ కుటుంబాలకు పశువుల తాగునీటి సమస్య ప్రధాన ఇబ్బందిగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా వేసవికాలంలో ఉష్ణోగ్రతలు పెరిగి,నీటి వనరులు ఎండిపోతే పశువులకు తాగునీరు అందించడం పెంపకందారులకు భారంగా మారుతుందని పేర్కొన్నారు.ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో ముందస్తు చర్యలు అవసరం ఎల్ నినో కారణంగా ప్రపంచవ్యాప్తంగా వాతావరణ పరిస్థితులు,వర్షపాత సరళిలో మార్పులు సంభవించే అవకాశం ఉందని,అయితే దాని ప్రభావం ప్రాంతాన్ని బట్టి మారుతుందని రాజు పేర్కొన్నారు.వాతావరణ మార్పులతో పాటు ఎండ తీవ్రత,నీటి వనరుల కొరత ఏర్పడే పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని గొర్రెలు,మేకల సంరక్షణకు ప్రభుత్వం ముందుగానే ప్రణాళిక రూపొందించాలని కోరారు.పశువులకు తాగునీరు అందకపోతే వాటి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడటంతోపాటు, పెంపకందారులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు.ప్రభుత్వం, గ్రామ పంచాయతీలు సమన్వయంతో పనిచేసి ప్రతి గ్రామంలో గొర్రెలు,మేకలకు అందుబాటులో ఉండే ప్రదేశాల్లో నూతన నీటి తొట్లు నిర్మించాలని డిమాండ్ చేశారు.పాడైపోయిన పాత తొట్లను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని,వాటికి నిరంతరం నీటి సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.నీటి తొట్లను పరిశుభ్రంగా నిర్వహిస్తూ పశువులకు సురక్షితమైన తాగునీరు అందించాలని కోరారు. జిల్లా కార్యదర్శి,రాష్ట్ర కమిటీ సభ్యుడు దయ్యాల నర్సింహ్మా,కొండె శ్రీశైలం,జిల్లా కమిటీ సభ్యులు గునమోని అయిలయ్య,బీమగోని బాలరాజు,పాక జహాంగీర్,గాజుల అంజయ్య,జెనిగల యాదయ్య,శెట్టయ్య,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అక్రమ నిల్వలు, రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు

అక్షిత బ్యూరో, మంచిర్యాల : జిల్లాలో బియ్యం అక్రమ నిల్వలు, రవాణాకు పాల్పడటం, అసాధారణంగా ధరలు పెంచడం, కృత్రిమ కొరత సృష్టించడం ద్వారా ప్రజలలో ఆందోళన కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ధరల పర్యవేక్షణ కమిటీ సమావేశానికి జిల్లా పౌర సరఫరాల అధికారి వేణుగోపాల్, జిల్లా మేనేజర్ శ్రీకళ, అధికారులతో కలిసి హాజరై కమిటీ సభ్యులు, బియ్యం వ్యాపారులు, హోల్‌సేల్ వ్యాపారులు, కిరాణా వర్తకులతో బియ్యం నిల్వలు, ధరల నియంత్రణ, మార్కెట్ పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బియ్యం నిల్వలు, సరఫరా, ధరల విషయంలో వ్యాపారులు పారదర్శకంగా వ్యవహరించాలని తెలిపారు. బ్లాక్ మార్కెటింగ్, అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయించడం, కృత్రిమ కొరత సృష్టించడం వంటి చర్యలకు ఎట్టి పరిస్థితులలోనూ పాల్పడరాదని ప్రజలలో అనవసర భయాందోళనలు కలిగించే విధంగా వ్యవహరించవద్దని తెలిపారు. ప్రతి వ్యాపారి రోజువారీగా తమ వద్ద అందుబాటులో ఉన్న బియ్యం నిల్వల వివరాలను స్టాక్ బోర్డులపై స్పష్టంగా ప్రదర్శించాలని, విక్రయ ధరలను కూడా పారదర్శకంగా అందరికీ కనిపించేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై నిత్యావసర వస్తువుల చట్టంతో పాటు వర్తించే ఇతర చట్టాలు, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు అవసరమైన బియ్యం సరసమైన ధరలకు అందుబాటులో ఉండేలా వ్యాపారులు అధికారులకు సహకరించాలని, మార్కెట్‌లో అనవసర ధరల పెరుగుదల, అక్రమ నిల్వలు చోటుచేసుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ సమావేశంలో డి.హెచ్.ఓ. డిఎంఓ, డి టి సి ఎస్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.